## క్రీడా మైదానాలు ఇలా.. పతకాలు సాధించేది ఎలా ?



**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** ప్రభుత్వం క్రీడల్లో మంచి పతకాలు సాధిస్తే భారీస్థాయిలో ప్రోత్సాహకాలు, నగదు బహుమతులు ఇస్తామని ప్రకటిస్తుంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న క్రీడా మైదానాలకు ఆశించిన మేర పనులు చేపట్టిన దాఖలాలు లేవు. వర్షాకాలం వస్తే ఈ క్రీడా మైదానాలు అన్నీ చిన్నపాటి కొలనుల్లా దర్శనమిస్తున్నాయి. ఈ విధంగా ఉన్న పాఠశాలలు ఉంటే పతకాలు ఏ విధంగా సాధిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పాఠశాలల్లోని క్రీడా మైదానాలకు లెవలింగ్ చేసే అవకాశం ప్రస్తుతం ఉన్నా ఆ దిశగా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోకపోవడం గమనార్హం. ప్రస్తుత ప్రభుత్వం ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక, తువ్వమట్టి ఉచితంగా తీసుకెళ్లే అవకాశం కల్పిస్తుంది, గతంలో పాఠశాలల్లోని క్రీడా మైదానాల లెవలింగ్‌కు మంజూరైన ఇసుక, మట్టి లభించక పనులు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రస్తుతం అయినా సంబంధిత శాఖ అధికారులుచ స్పందించి ఉన్నత పాఠశాల క్రీడా మైదానాలకు లెవలింగ్ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైల్వే డిఆర్‌యంను కలిసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త** విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్‌యం) నరేంద్రపాటిల్‌ను బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిశారు. కావలి నియోజకవర్గంకు సంబంధించిన పలు రైల్వే సమస్యలను ఎమ్మెల్యే ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కావలి ఫ్లైఓవర్, అండర్‌పాస్ బ్రిడ్జిలకు సంబంధించి పలు ప్రతిపాదనలు, పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు ఎమ్మెల్యే అందచేశారు. ఎమ్మెల్యే దగుమాటి ప్రతిపాదనలకు డిఆర్‌యం నరేంద్రపాటిల్ సానుకూలంగా స్పందించారు.

## న్యాయ శాఖ ఉద్యోగికి.. పతకాల పంట




**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** కోవూరులోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నెలిపూడి శ్రీనివాసులు ఈ నెల 10వ తేది రాజమండ్రిలో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి నాలుగు విభాగాల్లో ఒక బంగారు పతకం, రెండు రజత పతకాలు, ఒక కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీనివాసులుకు మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పతకాలు అందించి ప్రత్యేకంగా అభినందించారు. స్విమ్మింగ్‌లో 200 మీటర్ల ఫ్రీజ్ స్టైల్‌లో బంగారు పతకం, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో , 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజత పతకాలను, 100 మీటర్ల పోటీల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన శ్రీనివాసులును సహచర ఉద్యోగులు, బంధుమిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## గిరిజన సమస్యలను పరిష్కరించండి

### - అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే




**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చల్లా యానాదులు , గిరిజనులు అధిక సంఖ్యలో నివశిస్తున్నారని, వారికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బడ్జెట్ సమావేశంలో భాగంగా బుధవారం అసెంబ్లీలో మాట్లాడారు. కోవూరు నియోజకవర్గంలో మొత్తం 100కు పైగా గిరిజన కాలనీలు ఉన్నారని,వారందరికీ అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీ రామారావు కట్టించిన ఇళ్లలోనే నివశిస్తున్నారన్నారు. వీటిలో దాదాపు 600 ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, అటువంటి వారికి నూతన ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం చంద్రశేఖరపురం గ్రామంలో ఒక ఎకలవ్య మోడల్ స్కూల్ మాత్రమే ఉందని, గిరిజనుల్లో దాగి ఉన్న విద్యా ప్రమాణాలను మరింత వెలికి తీసేందుకు మండలానికి ఒకటి చొప్పున ఇటువంటి మోడల్ స్కూళ్లను ప్రతిపాదించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ముఖ్యంగా ఆధార్ కార్డుల జారీలో అనేక సమస్యలు ఉండడం వలన ప్రభుత్వ పథకాలు ఆశించిన మేర వారికి అందడం లేదన్నారు. దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం యానాది కార్పొరేషన్ ద్వారా అధిక మొత్తం నిధులను కేటాయించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వవలసిందిగా సభా ముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఏకలవ్య పాఠశాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత మన ప్రభుత్వం హయాంలో వాటిని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, బడ్జెట్‌లో గిరిజనుల అభివృద్ధికి 7500 కోట్లు కేటాయించవు చేయడం జరిగిందన్నారు. తప్పకుండా గిరిజనుల సమగ్రాభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా మంత్రి సమాధానమిచ్చారు.

## జటాయు యంత్రంతో రోడ్ల శుభ్రత సులభతరం

### -కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 13,ప్రభాతవార్త:** రోడ్ల పరిశుభ్రత,పారిశుధ్య నిర్వహణ పనులను జటాయు యంత్రం సహాయంతో అతితక్కువ సమయంలో అత్యంత సులభతరంగా పూర్తి చేయవచ్చని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు.స్థానిక వి ఆర్ పీజీ కాలేజ్ వై.ఎం.సి.ఏ మైదానం సమీపంలో జటాయు యంత్రం పనితీరును కమిషనర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించా రు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జటాయు యంత్రం చిన్న చిన్న వ్యర్థాలతోపాటు కొబ్బరి బోండాలను సైతం వాక్యూమ్ ప్రెషర్ పద్దతిలో పీల్చిచేసి రోడ్లను శుభ్రపరుస్తుందని తెలిపారు.వాహనాల కొనుగోలు ప్రక్రియలో భాగంగా ముందుగా నెల రోజులపాటు నగర వ్యాప్తంగా జటాయు యంత్రం సహాయంతో పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టనున్నామని,మెరుగైన ఫలితాలు కనబరిస్తే నూతన యంత్రాలను కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ ,ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## భారీ వర్షాలతో జలమయం



**బిట్రగుంట,నవంబర్ 13,ప్రభాతవార్త :** బోగోలు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవల్ల పల్లపు ప్రాంతాలు ముంపుకుగురై య్యాయి.ఇళ్ల ల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అసౌకార్యానికి గురైయ్యా రు.కప్పురా లతిప్ప,పాత బిట్రగుంట దళితవా డ,గిరిజన కాలనీ,బోగోలు మణికంఠ నగర్ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొం ది. కప్పురాల తిప్పలో వర్షపు నీరుని జెసిబి సహాయంతో మండల టిడిపి కన్వీనర్ ఎం.నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి జహీర్ ,ఎంపిడిఓ కార్యాలయ పాలనాధికారి ఆర్.గోవింద రావులు దగ్గరుండి ప్రజలకు జరిగిన అసౌకార్యాన్ని తొలగించారు.

## కలెక్టరేట్లో పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ : జాయింట్ కలెక్టర్ కార్తిక్

### అర్జీల పరిష్కారానికై ప్రతి మండలానికి జిల్లా అధికారిజిల్లాలో

### 15 మంది తహసిల్దార్లకు నోటీసులు



నెల్లూరు అర్బన్, నవంబర్ 13, ప్రభాతవార్త జిలా స్థాయిలో ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) మరింత పక్కాగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో వీడియోతో మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. జిల్లాకు సంబంధించి జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి సోమవారం 300కు పైగా వినతులు వస్తున్నాయి అన్న జేసీ అందులో మెజారిటీ సమస్యలు రెవిన్యూ శాఖకు సంబంధించినవేనన్నారు. తీర్చగలిగిన ప్రతి సమస్యను పరిష్కరించేలా వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించనున్నట్లు పేర్కొన్న ఆయన అధికారి పర్యవేక్షణలో ఆ మండలం నుండి వస్తున్న అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక ఇప్పటివరకు వచ్చిన అర్జీలకు సంబంధించి సక్రమమైన పరిష్కారం చూపకుండా సమస్య పరిష్కారమైందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన 15 మంది తహసీల్దార్లకు నోటీసులు జారీ చేశామన్నారు.

**– పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి చర్యలు** ఇక కలెక్టరేట్లో పెండింగ్‌లో ఉన్న ఫైల్ పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రధానంగా భూ సమస్యలైన చుక్కల భూములు22ఏ అడంగల్ కరెక్షన్లు నోషనల్ ఖాతాలు తదితరాలకు సంబంధించి ఎన్ని ఫైల్స్ ఉన్నాయో లెక్క తీస్తున్నామన్నారు. అదేవిధంగా భూ సమస్యలకు సంబంధించిన ఫైల్స్ ఏ సెక్షన్ లో ఏ ఉద్యోగి వద్ద ఎన్ని ఉన్నాయో లెక్క తీస్తున్నామన్న జేసి వాటన్నింటినీ పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**– గ్రామ సభలతో మరిన్ని అర్జీలు** ఇక జిల్లాలో ఫ్రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ సమస్యలకు సంబంధించి ఇంకనూ వినతులు వస్తున్న నేపథ్యంలో వాటిని పూర్తిగా పరిష్కరించేందుకై ఆయా గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నామన్న జాయింట్ కలెక్టర్ అక్కడికి కూడా భూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయన్నారు. ఇప్పటివరకు జరిగిన గ్రామసభలలో 7660 అర్జీలు రావడం జరిగిందన్న జేసి కార్తీక్ ప్రణాళికబద్ధంగా ఆయా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు..

## వైసిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకోం

### సర్వేపల్లి నియోజకవర్గానికి వాచ్ మెన్‌లా పనిచేస్తా

### పోలీసులు అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇచ్చా

### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** వైసిపి కార్య కర్తలను ఇబ్బంది పెడితే ఊరుకోమని, సర్వేపల్లి నియోజకవర్గానికి వాచ్ మెన్‌లా పనిచేస్తానని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం హాజరుకావడం జరిగింది. పోలీసులు పిషరీస్ కళాశాల వద్ద కార్యకర్తలను అడ్డుకున్నారు. ఆయన ఒక్కరినే విచారణకు అనుమతించారు. ఇరువర్గాలు మోహరింపుతో ఐటెన్షన్ నెలకొంది. పోలీసులు సర్ధుబాటు చేసి ఇరువర్గాలను అక్కడి నుండి పంపించేసారు. విచారణ అనంతరం కాకాణి గోవర్ధన్ రెడ్డి విలేకరుతో మాట్లాడుతూ సోషల్ మీడియా కేసులు నమోదు చేయడం అభ్యంతకరమైన హై కోర్టులో క్వార్ట్ ఫిటిషన్ వేసినా పోలీసులు నోటీసులు ఇచ్చిన పోలీస్ వ్యవస్థపై ఉన్న గౌరవంతో విచారణకు హాజరైయ్యారన్నారు. పోలీసులు అడిగిన 54 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చామన్నారు. సోమిరెడ్డి అవినీతిని ప్రశ్నిస్తే పోలీసులు కేసు నమోదు చేయడం అన్యాయం అన్నారు. తప్పుడు కేసులకు అరెస్టులకు జైలుకు భయపడే పిరికి వాళ్ళము కాదన్నారు. సోమిరెడ్డి కాలువ పూడిక పనులను టెండర్లు గడువు కంటే ముందుగా పనులు చేసి ఆరు కోట్లు దిగమింగడంతో పాటు మొత్తం మరో 25 కోట్లు స్కెచ్ వేసి 30 కోట్లు ప్రజాధనాన్ని స్వాహా చేయబోతున్నాడన్నారు. సూరాయపాల్యెంలోని వంద కోట్లు అవినీతి సంపాదనకు స్కెచ్ వేసి అనేక అక్రమాలకు పాలుపడుతూ ఇసుకను ఇతర రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకున్నారన్నారు. బెల్టు షాపులు వేలం నిర్వహించి దాదాపు 300 బెల్టు షాపులకు నెలకు 50 లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం పారదర్శకంతో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా పోస్టులను సేకరించాలన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారిపై కేసులు నమోదు చేయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, దువ్వూరు విశ్వ మోహన్. రెడ్డి. నెల్లూరు శివప్రసాద్, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య దువ్వూరు తేజ రెడ్డి, గండవరం సూరి దువ్వూరు కోదండరామిరెడ్డి, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, అగ్ని, సాయి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నిబంధనలు తూచ్ ....

నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదనో కాని ఆ పనులు వైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శలు గుప్పిస్తున్నారు.కాబట్టి జిల్లాఅధికారులు స్పందించి సంబందిత పనుల పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సర్పంచ్,ఉపసర్పంచ్‌లు కోరుతున్నారు

### తీర్మాణం ఓ చోట-పనులు మరో చోట

### ఆ అధికార పార్టీ నాయకుడిదే హవా



**దుత్తలూరు,నవంబర్ 13,ప్రభాతవార్త :** తామే అధికారంలో ఉన్నామ్ ,మేము ఏమి చేసిన అడిగేదెవ్వరూ ,తాము చెప్పిందే వేదం అన్న రీతిలో ఓ అధికార పార్టీ నాయకుడి తీరు పంచాయతీ వ్యవస్థనే వెక్కిరించే విధంగా సర్పంచ్ లకు,పంచాయతీ సభ్యుల తీర్మాణాలకు విలువ లేకుండా పోయిన ఘటన మండలంలోని భైరవరం గ్రామ పంచాయతీల్లో చోటుచేసుకుంది.సర్పంచ్,ఉప సర్పంచ్ లు తెలిపిన



వివరాల మేరకు మండలంలోని భైరవరం గ్రామ పంచాయతీలోని జంగాలపల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయంలో చివర్లో సుమారు 14.5 లక్షల రూపాయలకు సంబందించి సిమెంటు రోడ్డు మంజూరు అయ్యాయి.ఆ సిమెంటు రోడ్ల నిర్మాణానికి సంబందించి నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ తీర్మానం చేశారు.అయితే ఆ సమయం లోనే ఎన్నికల కోడ్ అమలులోకి రాగా పనులు ఆగిపోయాయి.అనంతరం ప్రభుత్వం మారడంతో ఆ పనులు కాస్తా టిడిపి నాయకుడికి చేరాయి.ఇదే అదునుగా భావించిన గ్రామ టిడిపి నాయకుడు అన్నపురెడ్డి వెంగళరెడ్డి తన ఇస్టాను సారంగా పనులను చేపట్టారు.అంతటితో ఆగకా మరో అడుగు ముందుకు వేస్తు తన ఇంటి వద్ద ఆరు మీటర్లు పైగా వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయడం విమర్శలకు దారితీస్తున్నాయి.గ్రామంలోని మూడు వీధుల్లో 6 లక్షలతో,5.5 లక్షలతో ,3 లక్షల తో సిమెంటు రోడ్డు నిర్మించాల్సి ఉండగా ఆ పనులను మరో చోట చేపట్టారు.టిడిపి నాయకుడు తన ఇంటి వద్ద లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తు రోడ్డు నిర్మాణం చేపట్టడం పై గ్రామ ఉప సర్పంచ్ అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇబ్బందులు పడుతున్న సామాన్యుల ఏమైపోయిన తన సంతోషం కోసం నిబంధనలు మరిచిన ఆ టిడిపి నేత పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.ఈ రోడ్ల నిర్మాణాలపై అభ్యంతరం తెలుపుతూ సర్పంచ్ ,ఉప సర్పంచ్ లు సంబందిత పంచాయతీ రాజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన రాజకీయ వత్తిల్లకు భయపడే లేక ఈ విషయం పై పంచాయతీసర్పంచ్,ఉప సర్పంచ్ లను ప్రభాతవార్త వివరణ కోరగా


**అధికారులు ఫిర్యాదు చేశాం...** అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి .(ఉప సర్పంచ్) ... తీవ్ర ఇబ్బందులు పడుతున్న వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టకుండా ,తీర్మాణం ఓ చోట పనులు మరో చోట చేయడం పై జిల్లా కలెక్టర్ ,పంచాయతీ రాజ్ ఎస్ఈ,డ్వామా పీడీ ,పంచాయతీ రాజ్ ఈఈ, పంచాయతీ రాజ్ డీఈఈ లకు ఫిర్యాదు చేసాము.

## అక్రమ కేసులను తొలగించండి



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** గత వైసీపీ ప్రభుత్వంలో అన్యాయంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నెల్లూరు అర్బన్ దవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉడా పదవి ప్రకటన అనంతరం తాడేపల్లికి వెళ్లిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు.. తొలుత నందమూరి బాలకృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం బాలయ్యని వెంట పెట్టుకొని సీఎం చంద్రబాబుని, మంత్రి నారా లోకేష్‌ని సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరిని ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉడా పదవి ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి ఉడా ద్వారా చెరగని ముద్ర వేసుకోవాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్వయంగా నందమూరి బాలకృష్ణనే కోటంరెడ్డి దంపతులను తీసుకొని సీఎం చంద్రబాబుని, నారా లోకేష్‌ని కలిశారు.

## బీద రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యుడు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రని, జాతీయ బీసీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన వై.నాగేశ్వరరావు యాదవ్ విజయవాడలోని మినర్వా గ్రాండ్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రవిచంద్రకి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆయనతో పాటు నూకలమ్మ, వరప్రసాద్, లక్ష్మణ్‌రావు, బీసీ సంఘ నేతలు ఉన్నారు.

## మెయిన్ డ్రైన్‌లో నిలిచిఉన్న చెత్తాచెదారాలు తొలగించిన కమీషనర్



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు మెయిన్ డ్రైయిన్‌లలో చెత్తాచెదారాలు నిలిచిపోవడంతో వర్షపునీరు నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆఘమేఘాలపై సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్లి చెత్తచెదారాలను తొలగింపచేశారు. పట్టణంలోని రామ్మూర్తిపేట ఎయం బేకరి పక్కనగల మేజర్ డ్రైయన్, ముసునూరు మందాటి చెరువు మెయిన్ డ్రైన్ వద్ద వర్షపునీటితో చెత్తాచెదారాలు నిండిపోయాయి. వాటిని శానిటేషన్ విభాగంతో చెత్తాచెదారాలను (సిల్ట్) తొలగింపచేశారు. మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్ దగ్గరుండి సిల్ట్‌ను తొలగించి నీటిపారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా చేశారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - రైతులకు శాపం



**వింజమూరు, నవంబర్13ప్రభాతవార్త:** వింజమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని లెక్కలవారిపాళెం, ఊటుకూరు పంచాయతీలో విద్యుత్ అధికారుల నిర్లక్షా ్యనికి రైతులు నష్టపోతున్నారని ఆయా గ్రామాల రైతులు బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామంటూ ప్రచారం చేస్తుంటే స్థానిక సబ్‌స్టేషన్ సిబ్బంది నిర్లక్ష్యంతో నిత్యం కరెంటు కోతలతో రైతుల పంటలు ఎండేలా చూస్తున్నారని రైతులు వాపోయారు. తమ ప్రాంతంలో విద్యుత్ లైన్లు సరిగా లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులకు గురికావడం దాంతో విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో వరి, మొక్కజొన్న, తమలపాకులు సాగుచేస్తున్న రైతులు నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే అనేక దపాలు ట్రాన్స్‌కో అధికారులకు విద్యుత్ లైన్లు సరిచేయాలని విన్నవించుకుంటున్నా స్పందించలేదన్నారు. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో అధికంగా కనెక్షన్లు ఇవ్వడంతో తరచూ ఫీజులు పోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికై అధికారులు స్పందించి ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉండాల్సిన విద్యుత్‌కనెక్షన్లు ఇవ్వాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఊటుకూరు, లెక్కలవారిపాళెం రైతులు పాల్గొన్నారు.

## తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి



**లింగసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త :** అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పెద్ద పవని గ్రామం ఎస్సీ కాలనీలో వర్షపు నీరు చేరి కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కాలనీ వాసులు మాజీ ఎంపీటీసీ సత్తెనపల్లి కొండలరావు ద్వారా సమస్యను వివరించడం జరిగింది. తక్షణమే ఎమ్మెల్యే బుధవారం కాలువల్లో వర్షపు నీటిని తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో తాము చెప్పిన వెంటనే స్పందించి సైడు కాలువలు తీయించినందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ రఫీ, కరిముల్లా తదితరులు ఉన్నారు.

## ఎరువులు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలి



**కందుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోనికందుకూరు, వలేటివారిపాలెం, గుడ్లూరు, లింగసముద్రం, ఉలవాపడు మండలాల పరిధిలో మొత్తం వరి 136, మినుము 464, మిరప 251, పొగాకు 393 హెక్టార్లలో సాగు చేశారు. వీటికి సంబంధించి అన్ని మండలాల్లో ఎరువులు, యూరియా 578.314, డీఏపీ 710.250, ఎంఒపీ 55.550, సింగల్ సూపర్ ఫాస్పేట్ 362.325, కాంప్లెక్స్ ఎరువులు 1637 మెట్రిక్ టన్నులు అవసరానికి మించి అందుబాలులో ఉన్నాయి. అన్ని ఎరువులు ఎంఆర్‌పీ రేట్లకు మాత్రమే విక్రయించాలని రైతుకు రసీదు ఇవ్వాలని, నోటీసు బోర్డులో అమ్మకపు రేట్లు, నిల్వ చూపించాలని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి.అనసూయ తెలియజేశారు. లేనిచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే లైసెన్సు తీసుకొన్న(పీఏసీఎస్) ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల వారు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు తెచ్చుకోవాలని తెలియజేశారు.

## నేడే శిక్షణా కార్యక్రమం



**ఉలవపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త :** పంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేందుకు నేడు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దార్, వ్యవసాయాధికారులు, గ్రామ సంఘ అధ్యక్షులు, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు మండల స్థాయిలో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు. శిక్షణ తరగతులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళిక తయారీకి సూచనలు అందజేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ షరీఫ్‌ని కలిసిన మైనారిటీ నాయకులు జమీర్ బాషా, ఖాదర్ బాషా

**పొదలకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** అమరావతి లోని సచివాలయం నందు మైనారిటీ మంత్రి విలీది ఫరూక్, రాష్ట్ర సలహాదారుడు ఎమ్మెల్సీ షరీఫ్ ని కలిసిన బుధవారం తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జమీర్ బాషా, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మండల మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ బాషా, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మంత్రిని కలిసి పార్లమెంట్, నియోజకవర్గంలోని మైనారిటీల అభివృద్ధి కొరకు చర్చించారు. మైనార్టీ మినిస్టర్ ఎన్ఎండి ఫరూక్ మైనార్టీల సమస్యల మీద సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే మైనార్టీల సమస్యలను తీర్చడానికి మీరు చేస్తున్న ప్రయత్నం చాలా సంతోషాన్ని ఇచ్చిందని జమీర్ బాషాను, ఖాదర్ బాషా ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ జహీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీకమాసం వేడుకలు



**విడవలూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ గంగా కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో కార్తీకమాస జ్యోతి దీపం వెలిగించడంతో మహిళలు ఆలయానికి చేరుకునే తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, పూల అలంకరణ ,విద్యుత్ అలంకరణ చేయడంతో స్వామి అమ్మవార్లు అంగరంగ వైభవంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించి వ్యవసాయాధికారి




**గుడ్లూరు, నవంబర్13, ప్రభాతవార్త :** మండలంలోని అమ్మవారిపాలెం, గుడ్లూరు-1 రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రవికుమార్ మాట్లాడారు. గ్రామంలో రైతులు వేసిన పంటలను పరిశీలించి ఆధునిక సాగు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. నాట్లు వేసేముందుగా వరి నారు యొక్క కొనలను తుంచి నాటినయెడల కండం తొలిచే పురుగు ప్రధాన పొలంలో ఆశించకుండా నివారించవచ్చన్నారు. కాండం తొలుచు పురుగు గుడ్లను ఆకులచివరి భాగంలో పెడుతుంది. ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించి నివారించవచ్చని తెలియజేశారు. ఆరుతడి పద్ధతిని పాటించిన యెడల ఎక్కువ పిలకలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు హరికృష్ణ, సౌభాగ్యవతి, రైతులు పాల్గొన్నారు.

## నేడే స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణ



**వలేటివారిపాలెం నవంబరు 13, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలంలోని స్థానిక సంస్థల ప్రతినిధులకు అధికారులకు ఈ నెల 14న ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.2025-26 ఏడాదికి సంబందించి గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయు నిమిత్తం చేపట్టాల్సిన విధివిదానాలపై నిర్వహించు ఈ కార్యక్రమానికి మండలంలోని జెడ్పీటీసీ సభ్యులు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు,వివిధశాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్,వీవోఏలు హాజరుకావాలని ఎంపీడపీవో కె.నరేంద్రదేవ్ తెలిపారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉదయం 9గ॥ నుంచి సాయంకాలం 6గ॥లవరకు ఈ కార్యక్రమం నిర్వహిం చనున్నారు.సంబందిత అధికారులు స్థానిక సంస్థల ప్రతినిధులు నిర్దేశిత పంచాయతీ సిబ్బంది హాజరు కావాలని ఎంపీడీవో నరేంద్రదేవ్ పేర్కొన్నారు.

## అంధకారంలో రామచంద్రాపురం పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య సమాదానం

**వలేటివారిపాలెం నవంబరు 13, ప్రభాతవార్త :** మండలంలోని రామచంద్రాపురం గత నెల రోజులుగా అంధకారంలోఉంది. అయినా సంబందిత పంచాయతీ సిబ్బంది పట్టించుకోలేదు.వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్వరాజ్యం అంటూ ప్రతి 2వేల మందికి ఒక సచివాలయాన్ని నిర్మించారు.వీటి ద్వారా ఎక్కడి సమస్యలు అక్కడే వెంటనే పరిష్కారమవుతాయన్నారు.అంతా హుళక్కే. అసలు సిబ్బందే అడ్రసు లేరు.ఇందులో బాగంగా అంకభూపాలపురం సచివాలయం పరిధిలో రామచంద్రాపురంలో నెల రోజులుగా కటిక చీకట్లో ప్రజలు కాపురం చేస్తుంటే కనీసం కార్యదర్శిగాని కరెంటు లైన్‌మన్‌లు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామ టీడీపీ నాయకుడు సిరిగిరి కొండారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రిళ్లు దొంగలు భయమెక్కువైందన్నారు. సాయంకాలం 7గంటలు దాటితే ప్రజలు వివిధపనులకై బయటికి వచ్చేమార్గం లేదని వాపోతున్నారు.గత 15రోజుల కిందటదాకా సగం లైట్లు వెలిగేయని,ఆ తరువాత 15రోజుల నుంచి లైట్లు మొత్తం వెలగడం లేదని వివరిస్తున్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి సంబందించిన 9391884902 అను పోన్ నంబరులో సంప్రదించగా 20రోజులు తర్వాత కొత్త కార్యదర్శి వస్తారని అపుడు ఆయనని అడగండి అని బాద్యతారాహిత్యంగా సమాదానం ఇచ్చినట్లు తెలిపారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకపోనున్నట్లు కొండారెడ్డి తెలిపారు.

## సీపీఎం 11వ మహాసభ



**కందుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జరిగిన కందుకూరు పట్టణ సీపీఎం 11వ మహాసభ డిమాండ్ చేసింది. సీపీఎం మహాసభలు డి.రామ్మూర్తి, ఎం.మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగాయి. మహాసభలో కందుకూరు డివిజన్ కేంద్రంగా ఏర్పడి 100 సంవత్సరాలు జరిగినప్పటికి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని మహాసభ అధ్యాయపడింది. 35 సంవత్సరాల క్రితం కందుకూరు మున్సిపాలిటీ ఏర్పడినప్పటికి తగిన అభివృద్ధి జరగలేదని మహాసభ అభిప్రాయపడుతూ తీర్మాణం చేసింది. కందుకూరు పట్టణానికి ఉత్తర బైపాస్ రోడ్డును నిర్మించాలని మహాసభ కోరింది. 60 ఏళ్లకు పైగా జనాభా ఉన్నప్పటికి కందుకూరు పట్టణంలో మినీ స్టేడియం లేదని దానిని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. పలు సమస్యలపై తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజయ్ కుమార్, సీపీఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, జి.వెంకటేశ్వర్లు, కుమార్, ఎస్సీ గౌస్ తదితరులు మాట్లాడారు. అనంతరం సీపీఎం జండాను సీపీఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య ఆవిష్కరించారు.

## వీఆర్‌కోట, అన్నబోయినపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**లింగసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని వీఆర్ కోట, అన్నబోయినపల్లి రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలో వ్యవసాయాదికారి టి.అబ్రహం లింకన్ మాట్లాడుతూ రబి సీజన్లో సాగు చేసే పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ భీయా యోజన పథకం కింద వరి ఎకరాకు రూ.168, మినుము రూ.38, శనగ ఎకరాకు రూ.56, పెసర రూ.36, వేరుశనగ రూ.60 చెల్లించి రైతు సేవా కేంద్రాల్లో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని కోరారు. పశువైద్య సహాయకులు రఫీ మాట్లాడుతూ పశుగణనను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయాధికారి, సహాయకులు నజీర్ అహ్మద్, మార్కెటింగ్ అసిస్టెంట్ వినయ్‌లు పాల్గొన్నారు.



## అంచెలంచెలుగా ఎదుగుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ శాసనమండలి విప్‌గా ఎంపిక

**వలేటివారిపాలెం నవంబరు 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి తూర్పురాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ సభ్యులు కంచర్ల శ్రీకాంత్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాసనమండలి విప్‌గా నియమించారు.దీంతో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పోకూరి రాంబాబు తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. అభినందిస్తున్నారు.అనతి కాలంలోనే ఆయన రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతున్నారు.గత ప్రభుత్వ హాయాంలో టీడీపీ తరపున కందుకూరు జెడ్పీటీసీగా ఎంపికై ఐదేళ్లపాటు ప్రజలకు సేవలందించారు.విద్యాధికుడైన శ్రీకాంత్ కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగు కాలేజి స్థాపన మరియు నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం గత శాసనమండలి ఎన్నికల్లో తూర్పు రాయలసీమ నియోజకవర్గం టీడీపీ నుంచి పట్టభద్రుల అభ్యర్ధిగా అధికారపార్టీ అభ్యర్థిపై పోటీచేసి అధిక మెజారిటీతో గెలుపొందారు. అనంతరం ఆయన పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాంత్‌ను కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు.దీనితో ఆయన మొక్కవోని పట్టుదలతో ప్రభుత్వ,పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ కుప్పం నియోజకవర్గంలో మంచి పట్టు సాధించారు.పలువురి నుంచి ప్రశంసలు పొందారు.ఈ నేపద్యంలో ముఖ్యమంత్రి ఇంటిలిజెన్స్‌తోపాటు ఇతరత్రా నిఘా సంస్థల ద్వారా శ్రీకాంత్ పనితీరుపై పూర్తి సమాచారం సేకరించారు.తద్వారా ప్రస్తుతం శాసనమండలివిప్‌గా శ్రీకాంత్‌ను నియమించారు.దీనితో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వణికిస్తున్న దోమలు



**- దోమల బెడదతో అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు**
**- చర్యలు చేపట్టడంలో అధికారుల విఫలం**

**ఉలవపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఉలవపాడులో దోమల బెడద అధికమైంది. ప్రజలు దోమ కాటుకు విలవిల్లాడాల్సి వస్తోంది. సాయంత్రమైందంటే చాలు టీస్టాల్స్ హోటల్స్ ఎక్కడ చూసిన జనం దోమలను తోలుకుంటూ దర్శనమిస్తున్నారు. దోమలు తమ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను అనారోగ్యాల పాలుచేస్తున్నాయి. ఉలవపాడులో రోజురోజుకు దోమల బెడద విపరీతంగా పెరగడంతో కంటిపై కనుకు కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణకు ప్రజలు మస్కిటోకాయిల్, టార్టాయిస్, అలఅవుట్ వంటి పవర్ఫుల్ వాటిని ఉపయోగించినప్పటికి ఫలితం మాత్రం శూన్యంగా మారింది. గత 10 సంవత్సరాల నుండి ఎన్నడూ లేని విధంగా దోమలు ప్రజలపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా దోమల భారిన పడి అనేక మంది డెంగీ, కలరా, మలేరియా తదితర ప్రాణాంతకమైన వ్యాధుల భారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. విచ్చలవిడిగా దుకాణాల నిర్మాణాలు, డ్రైనేజీలను సైతం వణికిస్తున్న దోమలు ఆక్రమించుకుని కట్టడాలు నిర్మించుకోవడంతో మురుగు నీరు పారుదలకు తీవ్ర ఆటంకాలుగా మారాయి. దోమల నివారణకు పూర్తి చర్యలు చేపట్టి ఉలవపాడు మండలాన్ని దోమలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన పంచాయతీ అధికారులు దోమల నివారణలో విఫలమైంది. వర్షాకాలం మొదలు శీతాకాలం వచ్చినా ఉలవపాడులో దోమలు మాత్రం తగ్గలేదు. రాత్రి వేళల్లో ఉలవపాడులో ఉన్న వారికి దోమలను తోలుకునేందుకు రెండు చేతులు చాలడం లేదు. కాళ్ళు, చేతులు కదుపుతూ దోమలు కుట్టకుండా కాపాడుకునే ప్రయత్నాలు చేస్తూ ఎక్కడ రోగాల భారిన పడాల్సి వస్తుందోనని బెంబేలెత్తుతున్నారు. ఏ వీధిలో ఎన్ని సార్లు ఫాగింగ్ జరిగిందో తెలపాలని ప్రజలు కోరుతున్నారు.



## దొడ్ల కోదండరామిరెడ్డిని పరామర్శించిన పుట్టా దంపతులు

**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో తెలుగుదేశం నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, దొడ్ల విజయలక్ష్మి దంతపతుల్ని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ పరామర్శించారు. ఇటీవల దొడ్ల కోదండరామిరెడ్డి తండ్రి మృతి చెంది వుండగా విషయం తెలుసుకున్న పుట్టా దంపతులు దొడ్ల కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

## ఆర్టీసికి త్రుటిలో తప్పిన ప్రమాదం




**సంగం నవంబర్ 13 ప్రభాతవార్త :** సంగం మండలం దువ్వూరు వద్ద ప్రమాదవశాత్తు ముంబాయి రహదారిలో ఆర్‌టిసి బస్సు రహదారి పక్కకువెళ్లడం జరిగింది. అయితే ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిసిన వెంటనే సిఐ వేమారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో బస్సుకు ఇనుప గొలుసులు కట్టి బస్సును బయటకు తీయించారు. 18 మంది ప్రయాణికులను సురక్షింతంగా వేరో బస్సులో పంపడంతో ప్రయాణాలకు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త :** బాలల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచే శారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మూడురోజులపాటు ఆటలపోటీలు, డ్యాన్స్‌పోటీలు నిర్వహించి ఒకరోజు ముందుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్ల రఘుకుమార్‌రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర పాల్గొని మాట్లాడారు. మన భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 'చాచా నెహ్రూ' అనే ముద్దుగా పిలుచుకునే నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించారన్నారు. అందుచేత బాలల దినోత్సవం ఆయన జయంతిరోజున జరుపుకోవడం జరుగుతుందన్నారు. బాలల దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో పల్లపు జలమయం




**బిట్రగుంట, నవంబర్ 13, ప్రభాతవార్త :** బోగోలు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పల్లపు ప్రాంతాలు ముంపుకు గురైయా య్యి. ఇళ్ల ల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అసౌకార్యానికి గురై య్యారు. కప్పరాలతిప్ప, పాత బిట్రగుంట దళితవాడ, గిరిజన కాలనీ, బోగోలు మణికంఠ నగర్ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. కప్పరాల తిప్పలో వర్షపు నీరుని జెసిబి సహాయంతో మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జహీర్ , ఎంపిడిఓ కార్యాలయ పాలనాధికారి ఆర్ గోవింద రావులు దగ్గరుండి ప్రజలకు జరిగిన అసౌకార్యాన్ని తొలగించారు.

## నారుమడులని పరిశీలించిన వ్యవసాయశాఖాధికారిని



**బిట్రగుంట, నవంబర్ 13, ప్రభాతవార్త :** బోగోలు మండలంలో అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల నీట మునిగిన నారుమడులను బుధవారం మండల వ్యవసాయ శాఖాధికారిని విజయలక్ష్మి పరిశీలిం చారు. విశ్వనాధరావు పేటతో పాటు పలు గ్రామాల్లో ఆమె పర్యటించి మునకకు గురైన నారుమడులు దెబ్బతినకుండా ఎక్కువగా వర్షపు నీరు నిలిచిన చోట రైతుల చేత తొలగించి, పలు సూచనలు ఇచ్చారు.

## మర్రిపాడులో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



**మర్రిపాడు, నవంబర్13ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులో బుధవారం 57వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు లాంచ నంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి డి. నారాయణరావ్ మాట్లాడుతూ గ్రంథాలయానికి పాఠకులు ఎక్కువ సంఖ్యలో వచ్చి పుస్తక పఠనాన్ని , సగ్రమ సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. గ్రంథాలయం ద్వారా పలు విషయాలు , వైజ్ఞానిక విషయాలు కూడా పుస్తకాల ద్వారా పాఠకులు తెలుసుకోవచ్చన్నారు. గ్రంథాలయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ , ప్రవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పలు రకాల పలు అంశాలతో కూడిన పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి 21వ తేదీ గురువారం బహుమతులను అందజేస్తామన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలను కార్యక్రమంలోను గ్రామ పెద్దలు, అధికారులు, అనధికారులు , ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు. అలాగే ఈ వారోత్సవాలు నిర్వహణలోను తమకు సహకరించి జయప్రదం చేయాలని నారాయణరావ్ కోరారు.

## వేగవంతంగా టిడిపి సభ్యత్వ నమోదు



**వింజమూరు, నవంబర్13ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడిపి సభ్యత్వనమోదు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు బుధవారం వింజమూరు పంచాయతీ పరిధిలో సభ్యత్వ నమోదును నేతలు పండుగ వాతావరణంలో చేపట్టారు. టిడిపి మ ండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డిలు సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రూపాయల సభ్యత్వ నమోదు వలన 5లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌ను పొందవచ్చన్నారు. మనిషి మరణించినప్పుడు మట్టిఖర్చులకు 10వేల రూపాయలు సత్వరమే అందిస్తారన్నారు. టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబానికి రక్షగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, దుద్దుగుంట శ్రీనివాసులు, విజయ్, జి. తిరుపతయ్య, రమణయ్య, సి. హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**వింజమూరు, నవంబర్13ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 57వ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నుండి నిర్వహిస్తుందని స్థానిక గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. అక్షర సమాజం పుట్టిన రోజు నుండి గ్రంథాలయాలు మానవ జీవనవికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలుగా పరిణామాలన్ని ఆవిష్కరిస్తుంటే గ్రంథాలు ఆ లక్ష్యాలను మరింతగా విస్తరిస్తూ వివేకవంతమైన తరాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయడం, నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా పౌర గ్రంథాలయ శాఖ వారోత్సవాల రూపంలో వివిధ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గురువారం బాలలదినోత్సవం, శుక్రవారం పుస్తకపఠన ప్రదర్శన , ఏర్పాటు , మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తకపఠన ప్రాముఖ్యత , శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు రంగనాధన్, నాగభూషణం, వెంకటరమణయ్యల ను స్మరించుకోవడం, 17వ తేదీ కవి సమ్మేళనం ,రచయితల సందేశాలు, సోమవారం 18న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు , క్రీడాపోటీలు, 19న మహిళలకు వివిధ కార్యక్రమాలపై పోటీలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయపఠనంతో వారోత్సవాలు ముగుస్తాయని గ్రంథాలయాధికారి తెలిపారు. కావున పట్టణంలోని గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జీవన ఎరువులపై రైతులు దృష్టి సారించాలి




**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా జీవన ఎరువులపై రైతులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరు మండలం పాటూరు , పోతిరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. జీవన ఎరువులు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఉద్యానవన పంటలకు ప్యాట్ హౌస్ కట్టుకునేందుకు రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె ఈ విషయాన్ని ఉద్యానవన శాఖ అధికారుల దృష్టికి తీసుకురాగా.. రానున్న ఆర్థిక సంవత్సరానికి ఉద్యానవన రైతులు తమ పొలాల్లో మామిడి, సపోట, మొదలైన పంట ఉత్పత్తులు నిలువ చేసేందుకు ఒక్కొక్క రైతుకు 2 లక్షలు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మౌనిక, చాద్విక, రైతులు ఉన్నారు.

## ఆడిట్ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** పొదుపు సంఘాలకు సంబంధించి రికార్డులను ఆడిట్ చేసే సమయంలో తప్పనిసరిగా ఆ రిజిస్టర్ల యొక్క రికార్డులను పూర్తిగా పరిశీలించి మాత్రమే ఆడిట్ చేయాల్సిన అవసరం ఉందని రిసోర్స్ పర్సన్‌లు హరి, వెంకటరమణయ్యలు అన్నారు. కోవూ రులోని సంఘమిత్ర కార్యాలయ సమా వేశ మందిరంలో కోవూరు ఏరియా పరిధిలోని ఆరు మండలాలకు సంబ ంధించిన ఆడిట్ సీఆర్‌పీలకు ఆడిట్, తదితర విషయాలపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడిట్ చేసే సమయంలో పొదుపు సంఘాల్లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వెంటనే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ఆడిట్ సీఆర్‌పీలపైన ఉందన్నారు. అదేవిధంగా ఆడిట్ జరిగిన తర్వాత ఆ సంఘానికి సంబంధించిన లావాదేవీలను సభ్యులందరికీ పూర్తిగా తెలియజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆడిట్ వివరాలను సమావేశ పుస్తకాల్లో పూర్తిగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న విలేజ్ మ్యాప్



**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని పద్మజ ఆడిటోరియంలో తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు చేపట్టిన విలేజ్ మ్యాప్ రైతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏజీబీఎస్‌సీ విద్యార్థినులు రూపొందించిన ఈ విలేజ్ మ్యాప్‌ను సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి వ్యవసాయ కళాశాలలో ఏజీబీఎస్‌సీ చేస్తున్న విద్యార్థినులకు వారి కోర్సు కాల పరిమితి పూర్తయ్యే సందర్భంగా నాలుగు నెలల పాటు గ్రామాల్లో ఉండి వ్యవసాయ శాఖలో వస్తున్న నూతన మార్పులు, పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వ్యవసాయ శాఖలో వస్తున్న వినూత్న మార్పులపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, రైతులతో పాటు తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ఉన్నారు.

## చినుకు పడితే మురికి నీరంతా రోడ్లపైనే

**CHANGE OF SUR NAME**

I, GOLETI NAGESWARA RAO (OLD NAME), Resident of D.No. 26-12-1807, Shar Colony, B.V. Nagar, Nellore, SPSR Nellore District, A.P, Pin: 524004 Hence I Have changed my name to **GALETI NAGESWARA RAO (NEW NAME) S/O G. VENKATA SWAMY** here after my name is known as **GALETI NAGESWARA RAO** (NEW NAME)

**కలిగిరి, నవంబర్13, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరి పంచాయితీలో డ్రైనేజి కాలువలు కుచించుకు పోయాయి. దీనితో మురికి నీరంతారోడ్లపైకి వస్తుందని మురికినీటిలోనే నడవాల్సి వస్తుందని స్తానికులు ఆరోపిస్తున్నారు. కలిగిరి పంచాయితీ విస్తరిస్తున్నా కుటుంబాలు పెరిగి, ఇళ్ల కట్టుబడులు పెరిగినా , జనాబాపెరిగినా ఎప్పుడోకట్టిన సైడ్‌కాల్వలే ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. దీనితో వానలు పడినప్పుడల్లా మురికి నీరు రోడ్లపైకి వస్తుందని ఈనీటిలో నడవాలంటే ఎక్కడ గుంటుందో ఎక్కడ ఏమి ఉందో తెలియని పరిస్తితి



ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పగలు విధ్యార్థులు స్కూలుకు వెళ్లే సమయంలో ఈ మురుగునీటిలో పడి దెబ్బలు తగులుతున్నాయంటున్నారు. కలిగిరిలోనికొన్ని ప్రాంతాలలో డ్రైనేజి బాగున్నా చాలాప్రాంతాలలో డ్రైనేజి పరిస్తితి అద్వానంగా ఉందని, డ్రైనేజి పనులుకూడా అంతంత మాత్రంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలిగిరిలోని వివేకానంద బజార్‌కొత్తూరు, రామాలయం బజారు ఇలా చాలో చోట్ల వానపడితే డ్రైనేజీలోనే నడక సాగించాల్సిన పరిస్తితి ఏర్పడతుంది. కొన్నిచోట్ల కట్టిన డ్రైనేజి గోడలు కాలువలో పడి సంవత్సరాలు గడుస్తున్నా పంచాయితీవారుకానీ, అదికారులుకానీ వాటివైపుకనెత్తైనా చూడడంలేదు, దీనితో ఉన్నకాలువలుసైతం పూడిపోతున్నా డ్రైనేజీ నీరు కొన్ని ప్రాంతాలలో నిలువ వున్నా పైపైన పనులు చేసి ప్రకటనలు ఇచ్చుకోవడం అధికారుల పనితీరని స్తానికులు విమర్శిస్తున్నారు. దీనిపై బిజెపి రాష్ట్రకౌన్సిల్ సభ్యులు నందనవనం ప్రభాకర్రావు మాట్లాడుతూ కలిగిరిలో చాలా చోట్ల డ్రైనేజీ సమస్యలుసంవత్సరాలు గడుస్తున్నా అధికంగా ఉన్నాయని, వానలు పడినప్పుడల్లా డ్రైనేజీల కంపునీరు బజారుల్లోకి, ఇళ్లలోకి వస్తుందని పంచాయితీ అధికారులకు చెప్పినా పట్టించుకున్న ధాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి ఎప్పటినుండో ఉన్న డ్రైనేజి సమస్య ను తీర్చాలని కోరుతున్నామన్నారు.

## రైలు డీకొని మహిళ మృతి



**కోవూరు నవంబర్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు రైల్వేస్టేషన్‌లో ఉన్న ఇనుమడుగు రైల్వేగేటు వద్ద బుధవారం సాయింత్రం తిరుపతి నుండి సికింద్రాబాద్‌కి వెళుతున్న వందెభారత్ రైలు కొట్టింది. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన సరోజనమ్మ దంపతులు కోవూరుకి వచ్చి రైలు గేటు వేసి ఉండడంతో సరోజనమ్మ రైల్వే గేటు దాటుతుండగా వేగంగా వస్తున్న ట్రైన్ ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. భర్త కళ్ళేదుటే భార్య ఈ ప్రమాదంలో అసువులు బాయడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసు వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మాస్టరంకి తరలించేలా చర్యలు చేపట్టారు.

## రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన



**సైదాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగణంరాజుపాలెం, చాగ ణం గ్రామ రైతు సేవా కేంద్రంలో పొలం పిలు స్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవ సాయాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ శాఖ అనుబంధ రంగాలకు సంబ ంధించి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకా లపై అవగాహణ కల్పించారు. అనంతరం మాట్లా డుతూ ఉద్యాన శాఖ పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్లు, వాటి నివారణ చర్యలపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, కందాటి రాఘవరెడ్డి, రైతులు, వ్యవసాయ సహాయకులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి బడ్జెట్‌లో గిరిజనులకు పెద్ద పీట హర్షం వ్యక్తం చేసిన పాలకీర్తి రవి



**నెల్లూరు రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** మునుపు ఎన్నడు లేనివిధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో తొలిసారిగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గిరిజనులకు 7.557 కోట్లు ఇవ్వటం గిరిజనులు బ్రతుకుల్లో వెలుగును నిప్పిన మా దైవం మా ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్ర గిరిజనులు రుణపడి ఉంటారు. గత జగన్ ప్రభుత్వం లో గిరిజనుల బడ్జెట్‌లో చాలా తక్కువగా ఇచ్చి గిరిజనుల గొంతు కోసిందని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా ఉంటున్న మా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో ఎంతోమంది గిరిజనుల బ్రతుకుల్లో వెలుగు నింపిన ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాలకీర్తి రవి తెలిపారు.

## వానలకు పడిపోతున్న మట్టి బ్రిడ్జీ.



**కలిగిరి, నవంబర్13, ప్రభాతవార్త;** గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉత్తరకాల్వపై నిర్మిస్తున్న మట్టి బ్రిడ్జీ(మట్టికట్ట) కొట్టుకుపోతుంది. దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమశిల ఉత్తరకాల్వ ప్రకాశంజిల్లా రాళ్లపాడువరకూ పారుతుంది. ఈ క్రమంలో కలిగిరినుడి వెళ్లే క్రమంలో కలిగిరి జిర్రారిపాళెంకు చెందిన రైతు లకు కాలువకు అవతలు పొలాలు ఉన్నాయి. దానితో కాలువ అవతల పొలాలకు దారిలేదు. ఈ క్రమంలో ఉత్తరకాల్వకుసంభందించిన అధికారులు గ్రామానికి ఇవతలవైపు పొలాలకు కలువకు పైపులువేసి మట్టి కట్టను ఏర్పాటు చేశారు. దీనితో రైతులు పొలాల్లోకి దారి కల్పించారు. కానీ రైతులు దీపై అభ్యంతరం చెబుతూ ఈవిషయం ఉదయగిరి శాసన సభ్యులకు కూడా బ్రిడ్జీఏర్పాటు చేయాలం టూమొరపెట్టుకున్నారు. అయినా మరలా కట్టపైమరికొంత మట్టిని పోసి సరిపెట్టుకున్నారు. అయితే తుఫాన్‌ప్రబావంతో గత రెండురోజులుగాకురుస్తున్న వర్షాలకు అదికారులు మట్టికొట్టుకుపోతూ కట్టనెర్రెలు బారుతుంది. దానితో కట్ట ఏక్షణంలోనైనా కొట్టుకుపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టర్ సుందరయ్యకు అభినందనలు తెలిపిన పెనుబాపల



**కావలిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్న గారి పాలెం పంచాయితి నడింపల్లి గ్రా మానికి చెందిన డాక్టర్ సుందరయ్యకు ఇటీవల తిరుపతి యస్వీ యూనివర్సిటి రిజిస్ట్రాటర్ భూపతినాయుడు చేతుల మీదుగా శ్రీ శ్రీనివాస రామానుజన్ అ వార్డు అందుకున్న సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు బుధవారం అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడారు. మా గ్రామం నడింపల్లిలో పుట్టి పెద్దస్థాయికి ఎదిగిన డాక్టర్ సుందరయ్య శ్రీ శ్రీనివాస రామానుజన్ అవార్డు తీసుకోవడం మాకెంతో గర్వకారణంగా ఉందని తెలియచేశారు. ఎంతో ఎత్తుకు ఎదిగి నడింపల్లి గ్రామానికి ఎంతో పేరుప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు. అంతటిగొప్ప వ్యక్తి మా గ్రామవాసి కావడం మాకెంతో గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎంతో కష్టపడి ఈ స్థాయిలో ఉండడం ఆయనకే సాధ్యమైందని తెలియచేశారు. ప్రతి విద్యార్థి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు.

## మినగల్లులో రీసర్వే గ్రామసభ



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 14 రెవిన్యూ విలేజిలు ఉన్నాయని, రీసర్వే జరిగిన గ్రామాలలోనే గ్రామసభలు నిర్వహించినట్లు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు నేతృత్వంలో గ్రామసర్పంచ్ బొ్రరుపూజిత అ ద్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతు రీసెర్వేలో 5 అంశాలు తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 5 అంశాలు భూమి కొలతలలో తేడాలు వచ్చిన, పాసుపుస్తకాలలో పేర్లు, ఆధార్ నెంబర్లు, సర్వే నెంబర్లు తప్పులు పడి వున్నా వాటిని సరిచేయడం జరుగుతుందని తెలిపారు. రీసర్వేలో ఏదైనా తప్పులు దొర్లి వుంటే ఈ గ్రామసభల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య, డిప్యూటి ఇనస్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, మండల సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు సురేష్, బొ్రరురాము తదితరులున్నారు.

## తాళ్లూరి రమణయ్యనాయుడు మృతి వైసిపికి తీరనిలోటు : మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త** సీనియర్ రాజకీయనేత తాళ్లూరి రమణయ్య నాయుడు మృతి వైసిపిపార్టికి తీరనిలోటని వైసిపి కావలినియోజవకవర్గ ఇన్చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధ వారం మండల కేంద్రమైన దగదర్తిలో తాళ్లూరి నివాసానికి వెళ్లి రమణయ్య నాయుడు పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల ఉంచి ప్రతాప్‌రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాళ్లూరి రమణయ్యనాయుడు ఎన్నోపదవులు అలంకరించారని వాటికి వన్నెతెచ్చారన్నారు. నీతి, నిజాయితీలకు మారుపేరుగా ఆయన నిలిచారన్నారు. పాతతరం రాజకీయనాయకులందరికి ఆయన సుపరిచితుడన్నారు. దగదర్తి మండలంలో మంచి పేరు, పట్టు సాధించారన్నారు. ఆయన మరణం వైసిపి పార్టీకి తీరనిదన్నారు. ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి కావలి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గంధం ప్రసన్నాంజనేయులు, పండిటి కామరాజు, వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, షాహుల్ హమీద్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు. తాళ్లూరి కుమారులు ప్రసాద్‌నాయుడు, రవినాయుడులను పలకరించి సంతాపం వ్యక్తం చేశారు.

## ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్క ఉద్యోగి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశించారు. బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యాధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను, వాటి ప్రగతిని సమీక్షించాడు. వైద్య ఆరోగ్య శాఖ పరిదిలోని పింఛన్లకు అర్హులైన జాబితా తయారు చేసి వెంటనే సమర్పించాల్సిందిగా, వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు గిరిజనులలో టీనేజ్ ప్రెగ్నెంసీస్ నివారించడానికి ఆరు నెలల కార్యచరణ ప్రణాళికను రూపొందించామని, సదరు ప్రణాళిక ప్రకారం విస్తృత అవగాహన కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖలు సంయుక్తంగా చేపట్టవలసిందిగా ఆయన ఆదేశించారు. ఈనెల 14వ తేదీ నుండి ఇంటింటా కాన్సర్ స్క్రీనింగ్, పాఠశాలలో 4 డి స్క్రీనింగ్, పిల్లల్లో న్యూమోనియా నివారించుటకు సాన్స్ కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముఖ ఆధారిత హాజరు వేయని వారికి, సమయ పాలన పాటించని వారికి జీతాలు నిలుపుదల చేయబడునని జిల్లా వైద్య ఆరగ్యోశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య హెచ్చరించారు. డీఎల్ఏటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి అడల్ట్ బీసీజీ, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నోటీఫికేషన్ లక్ష్యాలను సమీక్షించారు. హెచ్ఐవీ భారిన పడిన తల్లికి, బిడ్డకు 18 నెలలు వరకు పూర్తి సంరక్షణ బాధ్యత సంబంధిత వైద్యాధికారులే వహించాలన్నాడు. డీఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి సాన్స్ కార్యక్రమాలు అమలు చేయు విధానం, పిల్లలో న్యూమోనియా గుర్తించు విధానం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన విషయాలపై వివరించారు. వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేయాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. కావలి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.బ్రిజిత 18 ఏళ్లు పై బడిన వారందరికి క్యాన్సర్ స్క్రినింగ్ చేసి జాబితాను సమర్పించాలని ఆదేశించారు. డీఎంఓ హుస్సేనమ్మ ఫైలేరియా వ్యాధి గ్రస్తుల జాబితా సమర్పించాల్సిందిగా, ప్రతి మండలంలో 300 మందికి నైట్ బ్లడ్ స్మియర్లు తీయాల్సిందిగా త్వరలో కేంద్ర బృందం జిల్లా సందర్శనకు వస్తుందని తెలియజేశారు. తదుపరి జ్ఞాన చెస్ట్ హాస్పిటల్ డాక్టర్ కాటంరెడ్డి కౌషిక్ రెడ్డి ఇంటర్వెన్షినల్ పల్మ్ నాలజి మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్యాధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ ఎం.రమేష్, డీపీఎంఓ కే.కనకరత్నం, కె.సహాన, కే.రమేష్‌బాబు, డీపీఓ వైద్యాధికారులు పాల్గొన్నారు

## పాముకాటు వైద్యనిపుణుల కుటుంబసభ్యులను పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త** కావలిపట్టణ 39వవార్డుకు చెందిన పాముకాటు వైద్యనిపుణులు మూలంపాటి మోహన్‌రెడ్డి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపినేతలతో మోహన్‌రెడ్డి నివాసానికి బుధవారం వెళ్లారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. మోహన్‌రెడ్డి సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి కావలిపట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాదరెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, యస్‌వి.దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 13 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని 1వవార్డు మద్దూరుపాడులో పులిచైతన్య ఇటీవల రోడ్డుప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి మాజీఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి బుధవారంవెళ్లి పరామర్శించారు. మాజీఎమ్మెల్యే వెంట వైసిపినేతలు పాల్గొన్నారు.

**-మాకన వెంకయ్యను పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి...** మద్దూరుపాడు వైసిపినేత, మాజీ ఉపసర్పంచ్ మాకన వెంకయ్య ఇటీవల రోడ్డుప్రామాదానికి గురై వైద్య శాలలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి మాజీఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపినేతలతో వెళ్లి పరామర్శించారు. ఆయనవెంట కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్నుప్రసాదరెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, పులిచక్రపాణి, పాల్గొన్నారు.

## చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన సురేష్‌రెడ్డి



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** ఆర్టీసీ నెల్లూరు రీజనల్ జోన్ బోర్డు చైర్మన్‌గా భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం నియామకం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విజయవాడ సీఎం క్యాంపు కార్యాలయంలో సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ విజయవాడ ఎమ్మెల్యే మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరిని, మాజీ మంత్రి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ని, బీజేపీ శాసనసభపక్ష నేత విష్ణు కుమార్ రాజులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు రీజనల్ జోన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అలాగే ఎమ్మెల్యేలకు సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామిరెడ్డి కూడా ఉన్నారు.

## నన్ను పరాయి వాడ్ని చేస్తున్నారు



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ఉడా చైర్మన్‌గా ఎంపికైన అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు ప్రముఖ సినీ నటుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. నెల్లూరు ఫేమస్ స్వీట్స్ ఇచ్చారు. ఇవన్నీ ఇచ్చి నన్ను పరాయి వాడిని చేయొద్దు అంటూ బాలకృష్ణ అనడంతో అందరికంటే మీమీదే అమితమైన అభిమానం ఉండడంతో ఇవన్నీ చేస్తున్నామంటూ కోటంరెడ్డి దంపతులు బదులిచ్చారు. దీంతో కాసేపు అక్కడ నవ్వుల పువ్వులు విరిశాయి.

## బీద రవిచంద్రని సన్మానించిన నాగరాజు



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ఏపీఎస్ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్‌గా నియమితులైన బోయనాగరాజు విజయవాడలో ఓహోటల్లో ఉన్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, మాజీ టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాకప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసిసన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాకు పదవి వచ్చేందుకు కృషి చేసినందుకు బీద రవిచంద్ర యాదవ్‌కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానన్నాడు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## యల్లాయపాలెంలో పొలం పిలు స్తుంది



**కొడవలూరు (విడవ లూరు), నవంబర్ 13, ప్రభాతవార్త** మండలం యల్లాయపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కోవూరు ఏ డి ఏ డి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. మాట్లాడుతూ రైతులు వరి నాటే సమ యంలో లేతనారు వేసినట్లయితే పిలకలు ఎక్కువగా రావడం తద్వారా అధిక దిగుబడులు వస్తాయని తెలియజేశారు. ఆర్ ఎన్ ఆర్ 15048 రకంలో 44, బిపిటి 5204 రకంలో 33 నుండి 44 దుబ్బులు ఉండే విధంగా రైతులు దృష్టి పెట్టాలని సలహాలు ఇచ్చారు. ఊరిలో రక్షక పంటలైన బంతి, ఆవాలు వంటి మొక్కలు నాటడం వలన పంటకి తెగుళ్ల, పురుగులు నివారణ జరుగు తుందన్నారు. విచక్షణ రహితంగా పురుగు మందు వాడడం ద్వారా మిత్ర పురుగులు నష్టపోయే పరిస్థితి ఉందని అవగాహన కల్పించారు. నారుమడులను పరిశీలించడంజరిగింది. మండల వ్యవ సాయ అధికారి సిహెచ్ శ్రీలక్ష్మి, ఏఈఓ వెంకట్రావు, ఉమా మహేష్, పశువైద్య అసిస్టెంట్ వెంకటరమణయ్య, పి ఏ సి ఎస్ సీఈఓ జి. వంశి పాల్గొన్నారు.

## ఉచితం మాటున ఇసుక దోపిడి ...

### రాత్రి ,పగలు తేడా లేకుండా యంత్రాల తో అక్రమ తవ్వకాలు

### వేలల్లో పలుకుతున్న ట్రాక్టర్ ఇసుక



**వరికుంటపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఉచిత ఇసుక గాడి తప్పుతోంది. సామాన్యులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసు కురాగా, కొంత మంది అధికార పార్టీ నాయకులు కారణంగా ఆ ఉద్దేశం నేరవేరడం లేదు. వరికుంటపాడు మండలంలో ఉన్న పిల్లా పేరు వాగు నుండి ప్రతి రోజు వందల సంఖ్యలో ఇసుక అక్రమ మార్గంలో జెసిబిల సహాయంతో ఇతర ప్రాంతాలకు తరలిస్తు, దోపిడికి పాల్పడుతున్నారు. సామాన్యుడి పై ఇసుక భారాన్ని తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పై సీనరేజి రద్దు చేయగా, ఆ సీనరేజి కంటే అధిక మొత్తంలో వసూల్లు చేస్తున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. మండలంలోని తూర్పు బోయ మడుగుల, నల్లబోతులవారిపల్లి, గణేశ్వరరాపురం, జడదేవి, కనియంపాడు, తూర్పుచెన్నంపల్లిగ్రామాలనుండి ప్రతిరోజు పగలు, రాత్రి అనే తేడా లేకుండా యంత్రాలు(జేసిబి)ల సహాయంతో పిల్లా పేరు వాగు ను కొల్లగొడుతున్నారు. ఓ ట్రాక్టర్ ఇసుక 2 వేలు, 3 వేలు కుస్థానికంగా అమ్ముతుండగా, ప్రకాశంజిల్లా పామూరు కు అయితే ఏకంగా 5 వేల రూపాయలకు అమ్మి సోమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు వందలాది ట్రిప్పుల ఇసుక తరలిస్తున్న అధికారులకు మాత్రం అవి కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కొంత మంది వ్యాపారస్తులైతే కొన్ని చోట్ల ఇసుకను డంప్ చేస్తు ,రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండ అమ్మోస్తున్నారు. ఇంకోంత మంది అయితే సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం అంటూ ఇసుకను డంప్ చేయడం అక్కడి నుండే ఇసుక మాయం అవుతుండడం కొసమెరుపు. వాగులు, వంకల్లో జెసిబి లు పెట్టి పెద్ద పెద్ద గోతులు తీస్తుడడంతో జీవాల పెంపకం దారులు తీవ్ర అగ్రహాన్నివ్యక్తం చేస్తున్నారు. జీవాలు తాగు నీటి కోసం ఆ వాగుల్లో వెళ్తుండడంతో ఆ గోతుల్లో ఎక్కడ జీవాలో పడి పోతాయో అని భయం భయంగా వాగుల వద్దకు జీవాలను తీసుకువెళ్తున్నామనీ వాపోతున్నారు. ఇంత జరుగుతున్న అధికా రులు మాత్రం మాముళ్ల మత్తులో ఇసుకాసురలపై చర్యలు తీసుకోవటంలేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. జిల్లా అధికారులైన ఈ ఇసుకాసురల భరతం పట్టాలని, సహజ సంపద ను కాపాడాలని ప్రజానీకం వేడుకుంటున్నారు.

## చిల్లర దుకాణంలో దొంగతనం;రు1.50లక్షలు తీసుకెళ్లిన దుండగులు



**కలిగిరి, నవంబర్13, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరి నడిబొడ్డున మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. పోలీస్‌స్టేసన్‌కి కూతవేటు దూరంలో జరిగిన ఈసంఘటనలో చిల్లర దుకాణంలో తాళాలు పగులకొట్టిన దొంగలు కౌంటర్లో ఉన్న రు. 1.50లక్షలరూపాయలు తీసుకెళ్లినట్లుబాదితుడు నర్రావుల అంకి రెడ్డి తెలిపారు. రోజుమాదిరిగానే మంగళవారం రాత్రి షాపు మూసి తాళాలు వేసి వెళ్తామని తెల్లవారి వచ్చిచూసేసరికిదొంగలు తాళాలు పగులకొట్టి డబ్బులు తీసుళ్లినట్లు తెలుసుకున్నామన్నారు. ఇదేవిషయం పోలీలసుకు తెలుపడంతో పరిశీలించి కేసునమోదుచేశారని బాదితుడు తెలిపాడు. కాగా కలిగిరిలో ఇలాంటి దొంగతనాలు ప్రతి మూడునెలలకు ఒకసారి జరుగుతున్నా బాదితులు పోలీసులకు పిర్యాదులు చేయడమేతప్ప వారికి న్యాయం జరగడంలేదని బాదితులు తెలుపుతున్నారు. జరిగిన సంఘటనలపై బాదితులు పిర్యాదులుచేసి కాళ్లరిగేలా స్టేషన్ చుట్టూ తిరిగినాపోలీసులు కనికరం చూపడంలేదని డబ్బులు పోగొట్టుకున్న బాదితులు వాపోతున్నారు. గత నాలుగునెలలక్రితం ఓ ఎలక్ట్రికల్ షాపులో పట్టపగలు ఇద్ద వ్యక్తులు వచ్చి ఆషాపు యజమానిని పోలీసులమంటూ భయాందోలనకు గురిచేసి రు. 50వేలు దొంగిలించకపోయారు. అదేవిషయం పోలీసులకు చెప్పినా పిర్యాదు చేసినా పట్టించుకోకపోగా కనీసం కేసునుకూడా నమోదుచేయలేదని బాదితులు ఆరోపిస్తున్నారు. తిరిగితిరిగి కాళ్లకిగాయేతప్ప పోలీసుల్లో మాత్రం చెలనం కనిపించలేదు. పైగా మీషాపుల్లో సిసి కెమెరాలు పెట్టుకోండంటూ ఒక ఉచిత సలహామాత్రం ఇస్తున్నారు. గతంలో సిసికెమెరాలకని దాతల వద్ద కొంత డబ్బు వసూలు చేసిన పోలీసులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసినా వాటి ఆలనా పాలన పట్టించుకోక పోవడంతో అవి మూలన పడి ఉన్నాయి. అంతకుముందుకూడా ఓ మహిళవద్ద బంగారు చైన్ పట్టపగలు దొంగిలించినా సిసి కెమెరాల్లో తీసుకెళ్లినవారు కనిపించినా పోలీసుల్లో చెలనంలేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో రాత్రులు పోలీస్ గస్తీ ఉండేది. ప్రస్తుతం గస్తీలుకూడా కనిపించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైె ఉన్నతాదికారులు కలుగజేసుకొని బాదితులకున్యాయంచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ


**సైదాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అందరూ హాజరు కావాలని ఆయన అన్నారు.

## క్రమ పద్ధతులు ఎరువులు వాడాలి




విడవలూరు, నవంబర్ 13, ప్రభాతవార్త మండలంలోని ఊటుకూరు, పెద్దపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారిని పి. సత్యవాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలలో యూరియాను అవసరం మెరకు వేయాలని లావు యూరియా, సన్న యూరియా లలో నత్రజని శాతం ఒకే విధంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. అలాగే నర్సోజ నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాకులు జిపిపి పొలంబడి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.వెంకట కృష్ణయ్య, పి.ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కందుకూరు పట్టణ కమిటీ కార్యదర్శిగా గౌస్ తిరిగి ఎన్నిక



కందుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త సీపీఎం కందుకూరు పట్టణ కమిటీ కార్యదర్శిగా ఎస్కే గౌస్ తిరిగి ఎంపికయ్యాడు. కందుకూరు పట్టణ సీపీఎం 11వ మహాసభలు బుధవారం డి.రామ్మూర్తి, ఎం.మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగాయి. మహాసభలో 13 మంది నూతన కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. పట్టణ కమిటీ సభ్యులుగా ఎంఎం మల్లిఖార్జునరావు, నాదెళ్ల కోటేశ్వరరావు, టి.వెంకటరావు, ఎస్.పవన్ కుమార్, ఎస్కే మున్ని, ఎం.పద్మ, ఎస్కే మల్లికా, ఎస్కే అస్మా, డి.రామ్మూర్తి తదితరులను సభ్యులుగా ఎన్నుకుంది.

## ప్రాథమిక దశ నుంచి అవినీతిపై ప్రశ్నించేలా ..



**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి అవినీతిపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవడమే కాకుండా దానిపై ప్రశ్నించేలా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ కోవూరు, పడుగుపాడు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవినీతి అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్లు డి. విజయకుమార్, ఎంవీ కిరణ్‌కుమార్ లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పలు ప్రభుత్వ శాఖల్లో ఉన్న అవినీతిపై విద్యార్థినులు ప్రశ్నించే స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో వి. వెన్నెల ప్రథమ బహుమతి, ఎన్. సాయిప్రత్యూష ద్వితీయ బహుమతి, యు. హర్షిత తృతీయ బహుమతి, ఈమెన్ను నాల్గవ బహుమతి కైవసం చేసుకున్నారు. తెలుగు మీడియం విభాగంలో పి. సుచరిత ప్రథమ స్థానం, కె. వెంకట పల్లవి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రెండు శాఖల మేనేజర్లు బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు భారతి దేవి, గీతామాధురి, ఫిజికల్ డైరెక్టర్ దేవిక ఉన్నారు.

## ఎల్జీ షోరూంలో చోరీ

**నెల్లూరు క్రైమ్ నవంబర్ 13, ప్రభాతవార్త :** స్థానిక టెక్కేమిట్ట సమీపంలో ఉన్న ఎల్జి గృహోపకరణాల దుకాణంలో చోరీ జరిగినట్లు బుధవారం దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు అందింది. దుకాణం పై కప్పు రేకులను తొలగించి డెస్క్ లో ఉన్న రూ. 66వేలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు దుకాణం యజమాని తిలక్ దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నమోదు చేసుకుని సీఐ రోశయ్య దర్యాప్తు చేపట్టారు.

## బ్రిడ్జి ఏర్పాటు చేయండి ..రైతులను ఆదుకోండి



**విడవలూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** మండలం దండిగుంట గ్రామ రైతులు పైడేరు వాగు వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003లో అప్పటి ఎమ్మెల్యే పైడేరు వాగు కాజ్ వే నిర్మాణానికి 35 లక్షలతో శంకుస్థాపన చేసి వదిలేసారని ఆరోపించారు. అయితే వాగులో దిగి ప్రాణాలు అరి చేతిలో పెట్టుకుని వ్యవసాయం చేస్తున్నాం సుమారు 350 ఎకరాల పొలం ఉంది. ఈ వైపు నుండి అటువైపుకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే గుర్తించి పైడేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ద్వాదశి పూజలు



**కోవూరు, నవంబం13 ప్రభాతవార్త :** కోవూ రులోని శ్రీ వీరాం జనే యస్వామి దేవస్థానం లో వెలసి ఉన్న కృ ష్ణమందిరం ప్రాం తంలో కార్తీక మాస ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీకృష్ణపరమాత్మునికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాలనుంచి భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణికుమార్ స్వామి, ఉన్నారు.

